డాక్టర్ బి.వి.రామన్ జ్యోతిష గ్రంథావళి

# జ్యోతిష విద్యారంభము



ఆంగ్ల మూలం
డాక్టర్ బి.వి.రామన్

తెలుగుసేత
కే. వి. మల్లికార్జునరావు

మోహన్ పబ్లికేషన్స్, రాజమహేంద్రవరము

# విషయ సూచిక


| | |
|---|---|
| ఉపోద్ఘాతం | 06 |
| అధ్యాయాలు | |
| 1. ముఖ్య విషయములు | 18 |
| 2. జాతక చక్రము వేయుట | 30 |
| 3. జాతక పరిశీలనపై సూచనలు | 37 |
| 4. ఆయువు - మరణము | 43 |
| 5. రూపము - స్వభావము - మరణము - వ్యాధి | 47 |
| 6. విద్య - ధనాభివృద్ధి | 52 |
| 7. బ్రతుకు తెరువు సాధనాలు | 55 |
| 8. తల్లిదండ్రులు - సోదరులు, శత్రువులు, ఋణములు | 58 |
| 9. వివాహము, సంతానము | 60 |
| 10. సంఘటనల సమయ నిర్ధారణ | 65 |
| 11. ప్రశ్నా విభాగము | 83 |
| 12. గోచారము | 89 |
| అనుబంధం - 1 | 95 |
| అనుబంధం - 2 | 96 |

# ఉపోద్ఘాతము

"ఎస్ట్రాలజీ ఫర్ బిగినర్స్" అను ఈ పుస్తకంలో ఉపోద్ఘాతం రూపంలో జ్యోతిషం గురించి కొంత చెబుదామని ఆశిస్తున్నాను. ఈ ఉపోద్ఘాతం జాగ్రత్తగా చదవమని పాఠకుడిని కోరుతున్నాను. ఈఉపోద్ఘాతం జ్యోతిషం అంటే ఏమిటో ఇతర నిగూఢమైన శాస్త్రాలుగా పిలువబడుతూ శాస్త్రాన్ని దైవత్వాన్ని మిళితంచేసే వాటితో ఇది ఎలా విభేదిస్తున్నదో తెలియజేస్తుంది. జ్యోతిషంశాస్త్రమా? ఆధునిక శాస్త్రవేత్తలచేత ముద్ర చేయబడిన ఇతరవిషయాలతో సమానంగా ఇదికూడా అదే వరుసలో వుంచబడ వచ్చునా? జ్యోతిషం క్షీణించడానికి అనేక కారణాలు దోహదకారులయ్యాయి. మొదటగా, చదువుకున్న ప్రజలు దుర్భేద్యమైన పక్షపాతాన్ని కల్గివుండడం, ఆధునిక శాస్త్రజ్ఞుడు దీనిని తిరస్కరించటం వలన ఇటువంటివారు జ్యోతిషం ఒకమూఢ విశ్వాసం అని ఎగతాళి చేస్తూ దీని గురించి ఏవిధమైన పరిశోధన చెయ్యటానికైనా సాకులేవో చెబుతారు.రెండోది (జ్యోతిషంతెలియని) చాలామంది బూటకపు మను షులు ఒకరూపాయికి జాతకచక్రం తయారుచేసి ప్రజల నమ్మకంతో ఆడుకోవటం, మూడవది ఎంతోమంది శాస్త్రవేత్తల సంకుచిత స్వభావమే జ్యోతిషం అవమానం పాలవటానికి చాలావరకు జవాబుదారీ అవవలసివుంది. ఏదైనా ఒకశాస్త్ర అధ్యయ నానికిగాని పరిశోధనకుగానీ చాల సమయం వెచ్చిస్తేనే తప్ప ఆ శాస్త్రం గొప్పతనం గురించి ఏదైనా అభిప్రాయం వెలిబుచ్చటానికి అర్హత వుండదు.

శాస్త్రంఅంటే ఏమిటి? ఇది సమానపరచిన, పద్ధతిలోపేర్చబడిన, సంకలనము చేయబడినజ్ఞానము. ఏశాస్త్రమూ సంపూర్ణమైనదికాదు. ఆ అంశముపై కొంత ప్రావీణ్యత సంపాదించే లోపుగా ఆ శాస్త్రం బూటకము అని ఏ శాస్త్రమునూ పిలవటం సరికాదు. ఉదాహరణకు ఏదైనాశాస్త్రమును తీసుకోండి. అదినూటికి నూరుపాళ్ళుగానీ కనీసం డెభ్భైఅయిదు శాతంగానీదాని ప్రయోగాలలోవిజయవంతమైనదేమో చూడండి. డాక్టర్లు బాగుచేసి వాటిశాతం మరణాలశాతం పరిశీలించండి. ఒక తెలివైన డాక్టరు "మెటీరియా మెడికా" అంతటినీ సముద్రంలోకి నెట్టేస్తే చేపలకు ఎంత చెడో మనిషికి అంతమంచిది అని ఒకసారి చెప్పాడు. బాగుచెయ్యలేని వ్యాధుల చిట్టా పెద్దదే వుంది. వైద్యసహోదరులు ఈవ్యాధుల ఆగ్రహానికి కళ్ళు మిటకరిస్తున్నారు. ధర్మశాస్త్రము ఒకగొప్ప శాస్త్రము చట్టంయొక్క సందిగ్ధత గురించి మాట్లాడవలసి వస్తే న్యాయంయొక్క కాంతివంతమైన అంగాలు ఏంచెబుతాయి? చట్టం అనేది శాస్త్రమే అయితే న్యాయం ఓడిపోవటానికి అన్యాయం వ్యాపించి వుండటానికి అవకాశం ఏదీ? కానీ కొంతమంది డాక్టర్లుగానీ, లాయర్లుగానీ ఏమాత్రం శిక్షింపబడకుండానే జ్యోతిష్కులను కపట వ్యక్తులుగానూ, ఎటుకలవాళ్ళుగానూ, గొప్పలు చెప్పుకునే వాళ్ళుగానూ, మోసగాళ్లు గానూ వర్గీకరిస్తున్నారు. అంతరిక్షంలో కనపడే పదార్థ విషయాలను విచారించే (మెటీరియాలజీ) శాస్త్రంవంటి భ్రమతోకూడిన అంశాలకు అమితమైన ధనంఖర్చు. పెడుతున్నప్పుడు పూర్వమహర్షులు ప్రవచించిన జ్యోతిషంవంటి శాస్త్రాలను తిరస్క

రించటాన్ని నాగరికత కల్గిన ప్రజలు ఏవిధంగా న్యాయం అని సమర్థించుకోగలరు? అతి హెచ్చు అనుకూలతలేని అశ్రద్ధ చేయబడిన పరిస్థితులలో కూడా జ్యోతిషం సగర్వంగా తలయెత్తి వుంటున్నది. ఈ పరిస్థితులన్నీ కూడా జ్యోతిషం గురించి చెడ్డగా మాట్లాడడమే ప్రాధాన్యత కల్గివున్నాయి. కాబట్టి జ్యోతిషాన్ని తిరిగి బ్రతికించడానికి తగినంత పోషణ విస్తరింప చేయటానికి ఇదే సరైన సమయం.

ఇతర శాస్త్రాల సరసన పరిగణింప బడడానికి జ్యోతిషానికి గల అర్హతలను పరిశీలిద్దాం. కాలంయొక్క ప్రభావాలను ఇది పరిశోధిస్తుంది, సంస్కృతంలో జ్యోతిషం అంటే కాంతియొక్క శాస్త్రము అని అర్థము. కనిపించని భవిష్యత్తుయొక్క చిక్కటి గూళ్ళపై ఇది కాంతి వెదజల్లుతుంది. వ్యక్తియొక్క జరుగబోవు చరిత్రకు, దేశాలకు, చక్రవర్తులకు రాజ్యాలయొక్క అదృష్టాలకు, యుద్ధాలకు, విప్లవాలకు ఇంకా యితర భౌగోళిక దృగ్విషయాలకు సంబంధించిన భవిష్యత్తు చెప్పటానికి ఇది ప్రయత్నిస్తుంది. అస్పష్టమైన ఊహలమీదగానీ, లేక చేతులు త్రిప్పుకుంటూ చెప్పే అభినయంమీదగానీ ఆధారపడి జ్యోతిషం ఈ విషయాలన్నిటినీ చెప్పటంలేదు. వజ్రంలాంటి స్వచ్ఛమైన గణిత సంబంధమైన లెక్కలపై ఆధారపడి జ్యోతిషం ఈ విషయాలను తెలియజేయ గలుగుతున్నది. గమనించటం ద్వారానూ, వ్యవకలనం(తీసివేత)ద్వారానూ అన్నిటి కన్నా ముఖ్యమైన ప్రేరణద్వారానూ గ్రహాల మధ్యగల గమనాలయొక్క అవినాభావ సంబంధాన్ని జ్యోతిష్కుడు సరిగ్గా కనుక్కోగలిగాడు. తద్వారా ప్రతివ్యక్తి జీవితానికి సంబంధించిన సంఘటనలు సరిగ్గా చెప్పగలిగాడు. ఈ విధంగా చెప్పబడిన దానిని ఏ తెలివైన వ్యక్తి అయినా పోల్చదగిన సంక్షిప్తమైన పరిశోధన ద్వారా పరీక్షించవచ్చును.

ప్రాచీనమహర్షులు జ్ఞానానికి సంబంధించిన ప్రతి విభాగమందు గతకాలానికి సంబంధించిన ప్రవీణులు. నరజాతి శాస్త్రము (ఎథనాలజీ) కొక్కోకము వంటి కామ సంబంధ శాస్త్రము మొదటిసారిగా ప్రపంచంలో భారతదేశానికి చెందిన విద్వాంసుల ద్వారా ప్రకటించబడ్డాయి. మెస్మర్, స్వీడెన్‌బర్గ్, హేవలాక్, డార్విన్, లెస్లీ స్టీఫెన్, స్పెన్సర్ (విదేశ ప్రముఖులు) వంటివారు; పతంజలి, శంకర, వాత్స్యాయన, సిద్ధ (భారతదేశ ప్రముఖులు) వంటి వారు అధిగమించిన విజ్ఞానం ఔన్నత్యాన్ని క్షణదర్శన మాత్రంగానే అందుకోగలిగారు. ఋషులు జీవితానికి సంబంధించిన అన్ని సమస్య లను (ఎప్పుడో) పరిష్కరించారు. దీనిని ఆధునిక విజ్ఞాన శాస్త్రం తనకున్న కొద్దిపాటి జ్ఞాన సహాయంతో (ఇప్పుడు) పరిష్కరించటానికి కష్టపడుతున్నది. నవీన శాస్త్రజ్ఞుల కంటే ప్రాచీన మహర్షులకు ఒక గొప్ప లాభం వుండేది. అదే యోగసిద్ధి. టెలిస్కోపు వంటి అద్దాలగుండా చూడబడే వస్తువులు వాటియొక్క సహజమైన లక్షణాలను బహిర్గతం చెయ్యజాలవు.

నవీన శాస్త్రజ్ఞులు ఇటువంటి గణిత సంబంధ ఉపాయాలపైన మాత్రమే ఆధారపడవలసి వస్తున్నది. పూర్వులకు ఇంతకంటే సరియైనది, ఆధారపడదగినది, విస్తారమైన పరికరం (యోగసిద్ధి) వుంది. దీని సహాయంతో వస్తువు సహజ లక్షణాలను

గుర్తించగలిగేవారు. ఆధునిక విజ్ఞానశాస్త్రంచే పిలువబడే నాల్గవ పరిమాణ చైతన్యము అనే యోగం మహర్షులు కలిగి వుండేవారు. మైక్రోమీటర్లుగానీ, టెలిస్కోపులను వాడకుండా దీని (యోగ) సహాయంతో మాత్రమే మహర్షులు విశ్వంకి సంబంధించి గుర్తించటం,కొలవటం, తూకంవేయటం, అన్నివిషయాలనూ విశ్లేషించటం చెయ్యగలిగారు. అంతరాత్మకు అతీతమైనశక్తితో వారు ఆధునికపరిజ్ఞానిక పరికరాలతో సహితం కొలవటానికి వీలుకాని కాలము-అంతరిక్షములయొక్క అతి సూక్ష్మభాగాలను సహితం గ్రహించగలిగారు. అంతేకాకుండా విశ్వానికి సంబంధించిన సుదీర్ఘ సంవత్సరాల విశేషాలను, భూమియొక్క వయసును కనుక్కోవటంకోసం ఆధునిక భూగర్భ శాస్త్రజ్ఞుడు ఊహించిన సంవత్సరములను సహితం తెలుసుకోవటం, అతి పెద్ద టెలిస్కోపుతో సహితం గుర్తించటానికి వీలుకానంత దూరంలో వున్న విశేషాలను గ్రహించటం, అంతరాత్మకు అతీతమైన శక్తితో పూర్వులు చెయ్యగలిగారు. ప్రాచీనకాల మహర్షులు సత్యాలను గమనించటం, జాబితా చెయ్యటాలతో ఎప్పుడూ సంతృప్తి చెందలేదు. నేటికాలం ఖగోళశాస్త్రజ్ఞులవలె కాకుండా వారు ఈ విజ్ఞానాన్ని మానవుని భౌతికమైన సంక్షేమానికే కాకుండా అన్నింటికంటే ప్రధానమైన ఆధ్యాత్మిక సంక్షేమానికి ఉపయోగించారు. హిందూతత్వ జ్ఞానపద్ధతిలో జ్యోతిషం కూడా ప్రాతిపదిక కలసి వుంది. జీవితంలో వచ్చే సమస్యల పరిష్కారం మన శక్తికి మించినదవుతుంది. ఇటువంటి స్వల్పకాలిక జీవితం విధి నిర్ణయానికి చెందిన చిన్న విభాగం మాత్రమే. అనంతానికీ ఈజీవితానికీ మధ్యగల సంబంధాన్ని నిర్ణయించడానికి జ్యోతిషం ఉపయోగపడుతుంది. ఆధునిక పరిణామ సిద్ధాంతం భూతకాలాన్ని మాత్రమే పరిగణనలోనికి తీసుకొని ఉపయోగించుకుంటుందిగానీ భవిష్యత్తుకి సంబంధించి ఎలాంటి సూత్రాలు తయారు చెయ్యటంలోనైనా విఫలం అవుతుంది. సిద్ధాంతం పూర్తిగా భౌతికపరమైనది. పదార్థం దేని ఆధీనంలో వుంటుందోలాంటి విషయాలను ఈసిద్ధాంతం అసలు చెప్పలేదు. భవిష్యత్ పథనిర్ణయంకానీ, వృద్ధి చెందుతున్న విస్తరణను సూచించు విధినిగానీ, వీటిని విశదపరచటంగానీ ఈసిద్ధాంతం చెయ్యదు. ప్రపంచంలో పరిణామ సిద్ధాంతాన్ని ప్రవచించిన మొట్టమొదటి వాడైన 'కపిల మహాముని శిష్యుడు' "ఇక్కడ జరుగుతున్న మానవ మనుగడ కేవలం గతజన్మలయొక్క పుసరుత్పత్తి, పునరుక్తి మాత్రమే" అని చెప్పారు. మానవుని ప్రస్తుత స్థితి అతనియొక్క శాశ్వతమైన ఉనికిలో గతంని భవిష్యత్తుతోకలిపే గొలుసునందలి ఒకకొక్కెము వంటిది. తను సృష్టించబడటంలోగల ప్రారంభము కర్తవ్యం గమ్యస్థానము చేరి పరిసమాప్తి చెందేవరకూ ప్రతి జన్మనందూ మానవుడు ఒకఅడుగు ముందుకు వేస్తూ అటువంటి కర్తవ్యాన్ని అలా ముందుకు తీసుకువెళుతూ వుంటాడు. భూత, భవిష్యత్, వర్తమానాలన్నీ సమ్మిళితం అయి కాలము దిగంతము పరిసమాప్తి చెందుటను అతను పొందేవరకూ ఈ విధమైన జన్మజరుగుతూనే వుంటుంది. నక్షత్రాలు, గ్రహాలు మానవ జీవితంపై ప్రభావం కలిగివున్నా లేక గ్రహాల మనుష్యుల అన్వయింపు శక్తులచే కలిగిన సంఘటనల ఫలితాలు విషయ సూచికగా మాత్రమే అవి కలిగివున్నా, తక్కిన శాస్త్రాల వరుస క్రమంలో జ్యోతిషంకు కూడా స్థానము వుంది.

జ్యోతిషం అనే ఇల్లు యొక్క సంపూర్ణమైన కట్టుబడి కాలపరిణామము అనే విశాలమైన పునాది (మూలము)పై నిర్మింపబడింది. ప్రకృతికి ఒకసిద్ధాంతం వుంది. జంతువుగానీ, ఖనిజముగానీ వృక్ష సంబంధమైన శాకములుగానీ వానియొక్క ప్రతి దశయందు ఈ సిద్ధాంత ప్రాతిపదికగానే సంభవిస్తూ వుండాలి. కాలానికి సంబంధించి శాస్త్ర సంబంధమైన పరిశీలన భవిష్యత్తును ఊహించి చెప్పటానికి ఒక కిటుకు ఇస్తుంది. కాలంప్రాతిపదికగా నిరంతర ఖగోళ పరిశోధనల ద్వారా వచ్చిన ఫలితాలను అన్వయిస్తే మనం ఆశించిన దానికి జవాబు లభ్యం అవుతుంది. ప్రతి మూలము ఒక ఫలము కలిగిస్తుంది. తిరిగి ఈ ఫలము ఇంకొక ఫలమును తీసుకువస్తుంది. అనుభవపూర్వకంగా ఇది గ్రహింపబడింది. ఈ ప్రపంచంలో మనిషియొక్క చర్యలు అతని నైతిక సిద్ధాంతాలతో దీర్ఘ సంబంధం కలిగి వుంటాయని హిందూ జ్యోతిష్యుడు నమ్ముతున్నాడు. అతనికి ఈవిధానం ఖచ్చితమైన తర్కంని అనుసరించుతున్నట్లుగా అనిపించింది. అప్పుడు ఆత్మపునర్జన్మ పొందుననే దృక్పథం, గత జన్మయొక్క ఫలితాలు ఈ జన్మలో పునరుక్తి అవటం అతని దృష్టికివచ్చాయి. సహజంగా అతను ఆ ఫలితాలు ఏమిటో అవి ఎంతవరకు ప్రస్తుతం పనిచేస్తాయో ప్రస్తుత జన్మని సులభతరం చేస్తాయా లేక ఆటంక పరుస్తాయా అనిగమనించటం ప్రారంభించాడు. అనేక పరిశీలన ఆధారంగానూ, అంతర్జ్ఞానము వలననూ అతను నిశ్చితమైన గణిత సమతుల్యములు సంతృప్తికరమైన విధంగా భవిష్యత్ సంఘటనలకు సంబంధించిన తన ప్రశ్నలకు సమాధానాలు యివ్వటం గమనించాడు. నక్షత్రాలు, గ్రహాలు కూడా ఖగోళ సంబంధ మైన పదార్థాలేనన్నది స్పష్టపరచబడింది. సరియైన సమయం మనకి తెలిస్తే వాటి స్థితిని గుర్తించవచ్చును. భౌగోళికమైన మార్పులపై గ్రహప్రభావాన్ని గుర్తించి తెలిపే శాస్త్రమే జ్యోతిషం. జ్యోతిషంనేర్చుకునే వారికోసం వ్రాసే ఇలాంటి పుస్తకంలో ఇంత కంటే విశదంగా నేను ఉపోద్ఘాటం చెయ్యలేను. ప్రొఫెసర్ బి. సూర్యనారాయణరావు వ్రాసిన "ఏన్ ఇన్‌ట్రడక్షన్ టు ది స్టడీ ఆఫ్ ఎస్ట్రాలజీ" అనే దానిని ఈ మధ్యనే వచ్చిన నా పుస్తకం "ది ఇన్‌ఫ్లూయన్స్ ఆఫ్ ది ప్లానెట్స్ ఆన్ హ్యూమన్ ఎఫయిర్స్"ను పరిశీలించవలసిందిగా నాపాఠకులకు సూచిస్తున్నాను. ఈ విషయానికి సంబంధించిన కారణములను సంపూర్ణమైన రీతిలో పై పుస్తకములయందు విశదీకరించబడినది.

మానవునిపై గ్రహప్రభావములు సులభతరంగా మూడు విధములైన విభాగము లుగా విభజింపవచ్చును. శారీరకమైన, పరిసరాలకు సంబంధించినటువంటి, మానసికమైన ఆత్మపరమైన కోరికలు.

పెద్ద నల్లని మచ్చలు, వాటిలో కొన్ని భూమికంటే చాలా రెట్లు పెద్దవిగా కూడా వున్నటువంటి వాటిని సూర్యునిపై కనిపించటం గమనించగలము. రవియందు గల అయస్కాంత క్షేత్ర ప్రకంపనములకు, గురునికి గల సంబంధము గుర్తింపబడినది. ఉదాహరణకు జపాను దేశమునందు ఈక్షేత్రమునందు జరుగువానియొక్క తరచున దము (ఫ్రీక్వెన్సీ) వీనియొక్క విస్ఫోటనలయొక్క తరచుదనమునకు సమానమని

కనుగొనబడింది. శని, గురులయొక్క సాపేక్షస్థితులకునూ, భూకంపములయొక్క గరిష్ఠ, కనిష్ఠ ప్రమాణములకునూ సమకాలీనత యుండుటకూడా కనుగొనబడింది. సందర్భవశంగా సౌరసంబంధ చర్యకు సంబంధించిన ఈ పదకొండు లేక పన్నెండు సంవత్సరాలకాలం తనంతట తనే చెట్లయందు కోణగత వృత్తములను చేరుస్తుంది. ఒక పడిపోయిన చెట్టుని పరీక్షించి దానియందలి ఈ వృత్తములను లెక్కించినచో ఆ వృక్షముయొక్క వయసును గుర్తించవచ్చును. అంతకంటే ముఖ్యంగా ఎక్కువ దట్టంగా వున్న కణ గోడలనుబట్టి ప్రతి పదకొండు సంవత్సరాలకు అవి కలుగుతున్నట్లుగా కూడా గుర్తించవచ్చును. పైన తెల్పిన వృత్తములు ప్రతి సంవత్సరము వృక్షమునకు సారము రూపములో చేరు నీటి గుర్తులుగా గుర్తింపవచ్చును. కణగోడల యందలి దళసరితనము సౌరసమీపమున కలుగు అతిహెచ్చు చురుకుదనముగల సంవత్సరము కూడా గుర్తింపవచ్చును. సందర్భభవశముగా యిది గురునియొక్క కాలముతో ఏకీభ విస్తుంది. రవిపై గురునియొక్క ప్రతిచర్యయొక్క పరోక్షఫలితము కావచ్చును. అనుగుణ్యత, అంటుకొని వుండుట, గురుత్వాకర్షణము, రసాయనిక కలయికలు అనునవి ప్రకృతిశక్తులు. అవి అనునిత్యం పనిచేస్తాయని అయినా ఏవిధమైన ఫలితాన్ని కలుగజేయవు. అని అనుకోవటం సకారణము కాదు. ఒక పదార్థముయొక్క అత్యంత సూక్ష్మమైన భాగమును అణువు అంటారు. అయినప్పటికీ అణువును గమనిస్తే మధ్యస్థముగా న్యూక్లియస్, దానిచుట్టూ ఎలక్ట్రాన్లు నిర్దిష్టమైన వృత్తాలలో తిరుగుతూ వుండుట గుర్తించవచ్చును. నిజానికి ఒక అణువునందు సౌర నియంత్రణ అంతా పునరుక్తి అవుట, ప్రతిబింబించుట మనం గమనించగలము. అటువంటి కోట్ల అణువుల సముదాయంలో చేయబడిన మానవుడు సౌర నియంత్రణము నందు కలుగు మార్పులకు ప్రతిస్పందించకుండా వుండుట జరగదు.

ప్రొఫెసర్ బి. సూర్యనారాయణరావు ఈవిధంగా అన్నారు. "జాగ్రత్తగా పరీక్షిస్తే గ్రహాలయొక్క కిరణాలు ఎడతెరిపి లేకుండా మనుషులను ప్రభావితం చేస్తూనే వుంటాయి. సౌరసంబంధమైన మరియు ఇతర గ్రహాల కిరణాలయొక్క పరస్పర మరియు భూమియొక్క బాహ్యాగోచరములచర్య ప్రతిచర్యలే భౌగోళిక స్థితిని తెల్పు తున్నాయి. రాళ్ళయొక్క శిథిలాలుగానీ రాళ్ళలో ఏకత్వ లక్షణాలుగానీ, వాతావరణ ప్రభావంగానీ, పగలు రాత్రులయొక్క ప్రభావంగానీ, పదార్థములు క్రుళ్ళిపోవుటగానీ, పదార్థ మేళనముగానీ ఇవన్నీ సౌర సంబంధ ప్రభావమే.

సూర్యునివలన వర్షాలు పడుతున్నాయి. వర్షాలు మన పంటలను, మన ఆరోగ్యమును, ఆర్థిక పరిస్థితులను ప్రభావితం చేస్తాయి. దానిని నిరాకరించలేము.

ఈ దృగ్గోచరాలన్నీకూడా భౌతిక సూత్రాలుగా అందంగా అభివర్ణింపబడ్డాయి. శక్తులు అన్నింటిలోకీ శబ్దశక్తి తక్కువది. దీని తర్వాత ఉష్ణశక్తి, తర్వాత కాంతి శక్తి, ఆయస్కాంతశక్తి, విద్యుత్‌శక్తి, ఆకాశము. హెచ్చు తరగతికి చెందుశక్తి తక్కువ రకము శక్తిగానూ, లేక తక్కువ రకముశక్తి హెచ్చుశక్తిగానూ మార్పిడి చెందగలవు. ఈ

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Jyotisha+Vidyarambhamu**

* * *